మేడిగడ్డ వద్ద నీటి ప్రవాహం కొలతల సేకరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధి కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీని పూణేకు చెందిన శాస్త్రవేతలు డాక్టర్ సంపత్, నాగరాజు బుధవారం సందర్శించారు. నీటి ప్రవాహపు అంచనా కొలతలు సేకరించారు. ఎన్‌డిఎస్ఎ ఆదేశాల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఇఇ, డిఇల పర్యవేక్షణలో శాస్త్రవేత్తలు అకౌస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొపెల్లర్ (ఏడిసిపి) పరికరాన్ని అమర్చి కొలతలు చేపట్టారు. బ్యారేజీకి ఎగువన ప్రవాహం అంచనా వేశారు. కొన్ని రోజుల క్రితం అన్నారం, సరస్వతీ బ్యారేజీ కొలతలూ సేకరించారు. వారి వెంట స్థానిక ఇఇలు, డిఇలు ఉన్నారు.

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No.1041/2022
Between:
Yallamilli Vijaya Lakshmi ...Plaintiff
And
Gonipati Vidya Sagar Raju, and others ...Deffendants
D5) Gonipati Vijaya Lakshmi, W/o.Gonipati V.S.Jagannadha Kumar (Late)Hindu, aged 54years, R/o.Srinivasa Nagar, Kodhada, Suryapeta District, Teleangana State.
...5th Defendants
పై నంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 23-09-2024 సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.భరణికుమార్
రాజమండ్రి అడ్వకేటు
11-09-2024 రాజమండ్రి

IN THE COURT OF THE XTH ADDITIONAL DISTINCT JUDGE :: TIRUPATI
O. E. P NO. 94/2023
K.V Sreehari S/o K.M. Venkatapathi ...Decree Holder
G. Padmanabaiah S/o Late G-Ramaiahs ...Judgement Debtor
Notice to the Judgement Debtor
G. Padmanabaiah, S/o.G. Ramaiah, Flat No. 403, Shivaleela Nilayam, Opp to Water Tank, Park Rukmini Estate, Qutbullapur, Hyderabad. Working as H.ST, EID No.104274, Avionics, Division, Hindustan,Aeronautics Ltd. Hyderabad 500042, Authbullapur, Hyderabad.
Please take notice that the Decree Holder filed the above E.P. against you to execute Sale deed in favour of him and case is posted to 17.09.2024 for your appearance. You shall appear on that day at 10:30am either in person or through advocate, if you fail to do so the case will be decided in your absence.
T.M. PURUSHOTHAM
Advocate Tirupati

Notice
IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE :: TENALI
I.P.No.52/2021
Between:
Pasumathy Samuel Diamand Babu ...Petitioner
And
Kurra Sudarsan & 43 Others ....Respondents
To, R-15:mandapati Srinivasa Rao, S/o. Ramaiah, R/o D.No.2-22-285-M.R, N Jyothi Enclave, Suguna Nagar Colony, Opp K.P.H.B, Hyderabad, Telangana State-5200072.
పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పిటీషనులో 15వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీకు ముట్టనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ది.18-09-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:18-09-2024
S.రామకృష్ణ, పిటీషనరు తరపు అడ్వకేట్, తెనాలి, గుంటూరు జిల్లా, సెల్:98666 21508

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం పదవ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
A.S. No. 22/2020
శ్రీమతి పాలపర్తి విజయలక్ష్మీ (డైడ్) వగైరాలు ...అప్పిలెంట్లు
మరియు
శ్రీమతి పాలపర్తి లక్ష్మీరాజ్ (డైడ్) వగైరాలు ...రెస్పాండెంట్లు
టు. రెస్పాండెంట్లు:
5. SMT PALAPARTHI ADILAKSHMI, W/O LAKSHMI RAJ, 60 YEARS, HOUSE WIFE, H.NO. C-817. NGO's COLONY, VANASTHALIPURAM, HYDERABAD.
6. PALAPARTHI RAJ VIKAS, S/O LAKSHMI RAJ, 39 YEARS, H.NO. C-817, NGO'S COLONY, VANASTHALI PURAM HYDERABAD.
7. PALAPARTHI VISHA, S/O LAKSHMI RAJ, 36 YEARS, HOUSE WIFE. H.NO. C- 817, NGO's COLONY, VANASTHALIPURAM, HYDERABAD,
8. PALAPARTHI NAVYATARAJ, D/O LAKSHMI RAJ, 34 YEARS, STUDENT, H.NO. C-817, NGO's COLONY, VANASTHALIPURAM, HYDERABAD,
పై నెంబరు అప్పీల్ను అప్పిలెంట్లు ఓ.ఎస్. నెం. 241 ఆఫ్ 2008 పాలకొల్లు జూ॥ సివిల్ జడ్జి వారి జడ్జిమెంటుపై, పై నెంబరు అప్పీలు దాఖలు చేసి అందులో మీపై అడ్రస్కు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు అందుకొననందున పైకోర్టువారి ఉత్తర్వులననుసరించి మీపై నోటీసు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తీసుకోవడమైనది. సదరు అప్పీలు ది 17-9-2024వ తేదీకి వాయిదా అయ్యున్నది కావున మీరు ఆరోజు ఉదయం 10.30 లగాయితు పైకోర్టునందు హాజరయి మీ ఆక్షేపణ తెలుపగలరు. లేనిచో మీపరోక్షమున తీర్పు చెప్పబడును.
వంగల వేంకటాచార్యులు
నరసాపురం, వి.సంపత్కుమార శ్రీరంగనాథన్
20-8-2024 అడ్వకేట్స్, నరసాపురం

గౌరవంగా తప్పుకోండి

- ఆక్రమణదారులు ఎంతటివారైనా వదిలేప్రసక్తే లేదు
- ఫాంహౌస్‌ల డ్రయినేజీ మంచినీళ్ల చెరువుల్లోకి వదులుతుంటే చూస్తూ ఊరుకోవాలా..?
- సైనిక్ స్కూల్ తరహాలో హైదరాబాద్, వరంగల్‌లో పోలీస్ స్కూల్స్
- డ్రగ్స్, గంజాయి నేరాలపై ఉక్కుపాదం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

చెరువులు,నాలాలను ఆక్రమించుకున్న వారు గౌరవంగా వాటిని వదిలిపెట్టాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. లేకుంటే ఆక్రమణదారులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తేలేదని, నిర్మాణాలను నేలమట్టం చేస్తామని హెచ్చరించారు. చెరువుల ఎఫ్‌టిఎల్‌ను ఆక్రమించి నిర్మించిన ఫామ్‌హౌస్‌ల డ్రయినేజీ మంచినీటి చెరువుల్లో వదులుతుంటే చూస్తూ ఊరుకోవాలా..? అని హైడ్రాను విమర్శిస్తున్న వారిని ఉద్దేశించి సిఎం ప్రశ్నించారు. చెరువుల పరిరక్షణ కోసం హైడ్రాను మరింత పటిష్టం చేస్తామని అన్నారు. కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా.. కోర్టుల్లో కొట్లాడతామని స్పష్టంచేశారు. ఆక్రమణలు తొలగించి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. పేదల పట్ల మానవతాధోరణితో వ్యవహరిస్తామని, మూసీ వెంట ఉన్న 11 వేల మంది బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తిచేసుకున్న 547 మంది సబ్ ఇన్‌స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఎం రేవంత్ పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ, విధుల్లో చేరబోతున్న పోలీసులకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నేరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాల పైన, పబ్లిక్ సర్వీస్ కమిషనర్‌పై ఎలాంటి అనుమానాలు లేకుండా ముందుకెళ్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తూ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్టు చెప్పారు. నిరుద్యోగుల వినతి మేరకే గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేశామని అన్నారు. శాంతి భద్రతల విషయంలో సంపూర్ణమైన విశ్వాసంతో పోలీసులు ముందుండి ప్రజాసేవలో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పరిశ్రమల ద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.

సైబర్, గంజాయి, డ్రగ్స్ వంటి నేరాలను అరికట్టేందుకు పోలీసులు పకడ్బందీగా పనిచేయాలని పిలుపునిచ్చారు. త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణలో వ్యసనాలకు తావులేదన్నారు. శాంతి భద్రతలు, ప్రజలకు న్యాయం చేయడంలో ఎస్ఐల పాత్ర కీలకమని డిజిపి జితేందర్ అన్నారు. అనంతరం పోలీస్ అకాడమీ క్రీడా ప్రాంగణాన్ని సిఎం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మేయర్ లతా ప్రేమ్ గౌడ్, పోలీస్ ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, శిక్షణ ముగించుకున్న పోలీసుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హెల్త్ ప్రొఫైల్‌ను యాప్‌లో నమోదు చేయాలి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటల్ రూపంలో యాప్‌లో నమోదు చేయాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. బుధవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్ ఆఫ్ ఇండివిడ్యువల్స్ ఇన్ ది ఫ్యామిలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఆరోగ్య అవసరాలకు ఇది చాలా ముఖ్యమని సూచించారు. రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 83.04 లక్షల కుటుంబాల్లోని కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను వారి వద్దకు వెళ్లి సేకరించాలన్నారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూ తదితరులతో పాటు ప్రయివేటు ఆస్పత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డితో పవన్ కల్యాణ్ భేటీ

- కోటి రూపాయల చెక్కు అందజేత



సిఎం రేవంత్ రెడ్డికి చెక్కును అందజేస్తున్న ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. ఉప ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారి బుధవారం ఉదయం జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కు పుష్పగుచ్చం తో సిఎం సాదరంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. అనంతరం తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు, ప్రభుత్వాల సహాయ చర్యల పై ఇరువురు చర్చించుకున్నారు. బుడమేరు వరద ముంపు నుంచి విజయవాడ నగర ప్రజలను రక్షించేందుకు ఎపి ప్రభుత్వం తీసుకున్న చర్యలను సిఎం రేవంత్ అభినందించారు. గండ్ల పూడ్చివేతకు మంత్రులు, అధికారులు రేయింబవళ్ళు కష్టపడ్డారని, ముంపు బాధితులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉందని పవన్ తెలిపారు. వరదల కారణంగా మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు భారీగా నష్టం జరిగిందని, వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని రేవంత్ వివరించారు. వరద సహాయక చర్యల కోసం పవన్ కళ్యాణ్ సిఎం సహాయ నిధికి వ్యక్తిగతంగా కోటి రూపాయల చెక్కును సిఎం రేవంత్ కు అందజేశారు. మానవతా దృక్పథంతో స్పందించిన పవన్ కి రేవంత్ ధన్యవాదాలు తెలిపారు.

వరద నష్టం ప్రాథమిక అంచనా రూ.5,438 కోట్లు

- రాష్ట్ర ప్రత్యేక బృందాలకు శిక్షణ, లాజిస్టిక్‌లో మద్దతివ్వండి
- కేంద్ర బృందానికి విన్నవించిన సిఎస్ శాంతి కుమారి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.5,438 కోట్ల నష్టం జరిగిందనీ, పూర్తిస్థాయి అంచనా ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని కేంద్ర బృందానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర సీనియర్ అధికారులతో సమావేశమై వరద నష్టంపై చర్చించింది. అకాల వర్షాలతో ప్రజలెదుర్కొన్న ఇబ్బందులు, పంట నష్టం తదితర అంశాలపై వారికి సీఎస్ వివరించారు. వాతావరణ శాఖ నుంచి వచ్చిన సమాచారం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వల్ల ప్రాణనష్టం తగ్గించగలిగినా, భారీగా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. సీఎం ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో మద్దతు కావాలని కోరారు. భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్ల సమస్యనూ సిఎస్ ప్రస్తావించారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో కేంద్రం సహకారాన్ని కోరారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో భారీ చెట్లు నేలకొరిగిన ప్రకృతి విలయాన్ని వారికి వివరించారు. ఈ పర్యావరణ విపత్తుకు మూలకారణాన్ని తెలుసుకోవడానికి సమగ్ర అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కేంద్ర బృందం సిఎస్‌కు సూచించింది. వ్యవసాయం, రోడ్లు, భవనాలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్, ఇంధనం, పశుసంవర్ధక, అటవీ శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జరిగిన నష్టాన్ని వారికి వివరించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె రామకృష్ణారావు, వికాస్ రాజ్, అడిషనల్ డిజి మహేష్ భగవత్, ఫైర్ సర్వీసెస్ డిజి నాగిరెడ్డి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, పశుసంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సవ్యసాచి ఘోష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శ్రామికవర్గ రాజ్యం కోసం ఐక్యం

జాన్ వెస్లీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో శ్రామిక రాజ్య స్థాపనకు ఐక్యంగా ముందుకు సాగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. బుధవారం మలుగు జిల్లా వాజేడు మండలంలో పేదలు గుడిసెలు వేసుకొని ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 77ఏండ్లు అవుతున్నా నేటికీ పేదలకు కల్పించాల్సిన కూడు, గూడు, ఇంటి జాగా, విద్య, వైద్యం కనీస వసతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించకుండా ప్రజలను మోసగిస్తున్నాయని విమర్శించారు. నాడు తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో భూస్వాములు, జాగిర్దార్లకు, జమిందార్లు, రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని గుర్తుచేశారు. పేదల పక్షాన 4000మంది ఎర్రజెండా బిడ్డలు రక్త తర్పణం చేశారని, ఫలితంగా లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండేదేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు, ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామన్న కాంగ్రెస్ ఎన్నికల హామీని అమలు చేయట్లేదని ఆరోపించారు. పైగా పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల పక్షాన ఏ ఒక్క పార్టీ పోరాడిన చరిత్ర లేదని, పేదల కోసం పోరాడేది ఎర్రజెండా పార్టీ మాత్రమేనని అన్నారు. గుడిసెలు వేసుకొని ఏడాది పూర్తవుతున్న సందర్భంగా గుడిసెవాసులకు ఇంటి స్థలాలకు పట్టాలిచ్చి, ఇంద్రమ్మ ఇల్లు కట్టించి, కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావూద్, సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ నిర్మాణంపై నిర్లక్ష్యం వీడాలి

- నిధుల మంజూరుకు స్థానిక ఎమ్మెల్యేలు చొరవ చూపాలి
- గోదావరి జలాల కోసం డిపిఆర్ రూపొందించాలి : చెరుపల్లి
- యాదాద్రి కలెక్టరేట్ ఎదుట ధర్నా

ధర్నాలో మాట్లాడుతున్న చెరుపల్లి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎనిమిది మండలాలకు ఉపయోగపడే బునాదిగాని కాల్వ నిర్మాణంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, నిధుల మంజూరు కోసం స్థానిక ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ చూపాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కోరారు. బునాదిగాని కాలువ నిధుల మంజూరు కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన రెండ్రోజుల బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ.. భువనగిరి జిల్లాకు ఆధారంగా ఉన్న చిన్న నీటి వనరులపై చేపట్టిన బునాదిగాని కాలువ నిర్మాణంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. దశాబ్దాలు గడుస్తున్నా పాలకుల మాటలు తప్ప చేతలు లేవన్నారు. 2006లో ప్రారంభమైన కాలువ పనులు.. ఇప్పటికీ పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీబీనగర్ మండలం మక్తానంతారం నుంచి వలిగొండ మండలం పహిల్వాన్‌పురం గ్రామం మీదుగా.. అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు 98 కిలోమీటర్లు కాలువ పూర్తి చేయాల్సి ఉందన్నారు. కానీ, 18 సంవత్సరాల్లో 34 కిలోమీటర్లు మాత్రమే పూర్తి చేశారని, ఇప్పటివరకు రూ.34 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. కాలువ నిర్మాణానికి మొత్తం రూ.269 కోట్ల ప్రతిపాదనలను అధికారులు పంపినా ప్రభుత్వం నేటికీ బడ్జెట్ ప్రకటించలేదని తెలిపారు. వెంటనే నిధుల విడుదల కోసం భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, కాల్వ పూర్తి కోసం చొరవ చూపాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ.. మూసీ కాలుష్యాన్ని నిర్మూలించడానికి అవకాశం ఉందన్నారు. శామీర్‌పేట చెరువు నుంచి గోదావరి జలాలను వడపర్తి కత్వ వద్ద ఎడమ కాలువ ద్వారా తీసుకురావాలని కోరారు. అదేవిధంగా, కాళేశ్వరం కాలువకు తూము ఏర్పాటు చేసి పహిల్వాన్‌పురం, బునాదిగాని చెరువును నింపడం ద్వారా అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు గోదావరి జలాలు అందించే అవకాశముందన్నారు. దీనికి ప్రభుత్వం వెంటనే డీపీఆర్ రూపొందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రెండు నెలలు సమయం ఇస్తున్నామని బునాదిగాని కాలువ పూర్తి చేసి గోదావరి జలాలు అందించేందుకు నిధులు, కార్యాచరణ రూపొందించాలని అన్నారు. లేనిపక్షంలో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షత వహించగా.. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, నాయకులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, బొల్లు యాదగిరి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, రాచకొండ రాములమ్మ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు తదితరులు పాల్గొన్నారు.

'కథువా' మద్దతుదారుకు కాంగ్రెస్ టికెటా?

కెటిఆర్ ప్రశ్న

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కథువా లైంగికదాడి కేసులో నిందితులకు మద్దతుగా నిలిచిన లాల్ సింగ్ అనే వ్యక్తికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించటమా? సిగ్గు చేటు అంటూ బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్ బుధవారం ట్వీట్ చేశారు. 'నారీ న్యాయ్' అంటూ గొప్పలు చెప్పే ఆ పార్టీ లైంగికదాడిని సమర్థించిన వ్యక్తికి ఏ విధంగా సీటును కేటాయిస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నిత్యం చెప్పే 'నారీ న్యాయ్' అంటే ఇదేనా?నారీ న్యాయ్‌కు కాంగ్రెస్ చెప్పే నిర్వచనం ఇదేనా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సిగ్గుమాలిన చర్యలను దేశం మొత్తం గమనిస్తోందని ఆయన హెచ్చరించారు.

హైకోర్టు తీర్పును అమలు చేయండి

అసెంబ్లీ సెక్రటరీకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి

బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యేలు కేపీ. వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి కోరారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులుకు వారు వినతిపత్రం సమర్పించారు..

ఫ్రీ వర్ల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన
(ఇన్ లిక్విడేషన్)
రిజిస్టర్డు ఆఫీసు : నం. 45, మొదటి మెయిన్ రోడ్, గాంధీనగర్, అడ్యార్, చెన్నై, తమిళనాడు - 600 020
CIN:U51420TN2004PTC052776
(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద అమ్మకం)

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, "ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" మరియు "రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా కార్పొరేట్ డెటర్ యొక్క లిక్విడేషన్ ఎస్టేట్ యొక్క దిగువ చర & స్థిరాస్తుల ఫార్మింగ్ పార్ట్ అమ్మకం లేదా దానికి సంబంధించి, ఫ్రీ వర్ల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అమ్మకం కొరకు బిడ్స్‌ను ఆహ్వానించబడుచున్నవి. అమ్మకం అనునది క్రింది సంతకందారుచేత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ నేషనల్ ఇ-గవర్నెన్స్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ఇఎస్ఎల్) (వెబ్‌సైట్: https://nbid.nesl.co.in/app/login) ద్వారా చేపట్టబడుతుంది.

1వ ఇ-వేలం తేది & సమయం :	సోమవారం, 14 అక్టోబర్, 2024, లాట్ 1 కొరకు – మ॥ 12:00గం.ల నుండి మ॥ 2:00గం.లు., లాట్ 2 కొరకు– మ॥ 3:30గం.ల నుండి సా॥ 5:30గం.లు
ఆసక్తిగల బిడ్డరుదారుచేత కెవైసి పత్రాలు, అర్హతా నియమావళి పత్రాలు మొ॥ వాటితో సహా ఈఓఐ దాఖలుచేయుట కొరకు చివరి తేది & సమయం :	శనివారం, 28 సెప్టెంబర్, 2024న సా॥ 5:00 గం.ల వరకు.
అర్హతగల బిడ్డరుదారు ప్రకటన తేది	సోమవారం, 30 సెప్టెంబర్, 2024 వరకు
అర్హతగల బిడ్డరుదారులచే వేలం క్రింద ఆస్తుల పరిశీలన / డెలిగేషన్ కొరకు తేది & సమయం	శుక్రవారం, 11 అక్టోబర్, 2024 వరకు (శ్రీ సుధన్షు పాండే కు ఒకరోజు ముందస్తు సమాచారంతో మొబైల్: 98219 16190, ఉ॥ 11:00 గం.ల - సా॥ 5.30 గం.లు మధ్య (శనివారం మరియు రాష్ట్ర సెలవుదినములు మినహాయించి)
డిక్లరేషన్ ఫారాలు & ధరావత్తు (ఇఎండి) దాఖలుచేయుట కొరకు చివరి తేది	శుక్రవారం, 11 అక్టోబర్, 2024, సా॥ 5 గం.ల వరకు.

వేలం అనునది రెండు లాట్స్‌తోకూడి ఉంటుంది మరియు బిడ్స్‌ను సిఫారసుచేసిన ఫార్మేట్‌లో లిక్విడేటర్ కు (ఆన్‌లైన్ లేదా హార్డ్ కాపీ)కు సమర్పించవలెను. కేవలం లాట్-1 కొరకు ఎవరైనా గెలుపొందిన బిడ్డరుదారు లేనట్లైతే మాత్రమే, లాట్-2 లో బ్లాకుల కొరకు వేలం మొదలగుతుంది, పూర్తి ఇ-వేలం ప్రక్రియ యొక్క వివరణాత్మక నియమాలు & షరతులతోపాటు బిడ్ ఫారంను వెబ్‌సైట్ https://nesl.co.in/auction-notices-under-ibc/ నుండి డౌన్‌లోడ్‌చేసుకోవచ్చును.

క్ర సం.	వివరణ (ఆస్తులు)	రిజర్వు ధర (రూ. లక్షల్లో)	ధరావత్తు (రిజర్వు ధరలో 5%) (రూ. లక్షల్లో)
లాట్ 1	పూర్తిగా కార్పొరేట్ డెటర్ (ఆన్ గోయింగ్ సంబంధించిన ప్రాతిపదికన)	5315.99	265.80
	లాట్ 2 లో బ్లాకుల వివరాలు :		

క్ర సం.	వివరణ (ఆస్తులు)	రిజర్వు ధర (రూ. లక్షల్లో)	ధరావత్తు (రిజర్వు ధరలో 5%) (రూ. లక్షల్లో)
బ్లాక్ 1	కొత్తగూడ గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.553 లో 1.44 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ కొరకు మైనింగ్ లీజ్ ల్యాండ్-ఖ్వారి లీజుకు తీసుకోబడినవి.	337.81	16.89
బ్లాక్ 2	కొత్తగూడ గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం. 552 & 573 (18.269946ఎన్ & 79.32707ఇ) లో 1.80 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ కొరకు మైనింగ్ లీజ్ ల్యాండ్-ఖ్వారి లీజుకు తీసుకోబడినవి.	421.01	21.05
బ్లాక్ 3	కొత్తగూడ గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.499పి& 551 లో 3.33 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ కొరకు మైనింగ్ లీజ్ ల్యాండ్-ఖ్వారి లీజుకు తీసుకోబడినవి.	782.11	39.11
బ్లాక్ 4	సంతోష్‌పూర్ పోస్టు, పత్రాపూర్ తహసిల్, గంజం జిల్లా, ఒడిషా రాష్ట్రం (పిన్: 760104) యొక్క బాబన్‌పూర్ (నం.186) & పితంబర్‌పూర్ (నం.230) గ్రామాలలో మైనింగ్ ఆఫీసర్, బెర్హంపూర్, ఒడిషా రాష్ట్రం నుండి 4.929 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ క్వారిస్ కొరకు మైనింగ్ లీజ్ ల్యాండ్-ఖ్వారి లీజుకు తీసుకోబడినవి.	1310.15	65.51
బ్లాక్ 5	ఒడిషా రాష్ట్రం యొక్క బాబన్‌పూర్ గ్రామం, పతాపూర్ తహసిల్, గంజం జిల్లా, ఒడిషా కట్టా నం.159/7 మరియు వివిధ కట్టా నం.లు (ఎక.6.886డెస్) వద్ద ఫ్రీహోల్డ్ ల్యాండ్.	304.34	15.22
బ్లాక్ 6	చెంబబరంక్కం గ్రామం, పూనమల్లె తాలూక, తిరువల్లూరు జిల్లా, తమిళనాడు లో సర్వే నం.184/1ఎ1 వద్ద 2.43ఎకరాల ఫ్రీహోల్డ్ ల్యాండ్.	1226.00	61.30
బ్లాక్ 7	మజ్‌హీగాం గ్రామం & మౌజా, తహసిల్‌కొనిసి, గంజం జిల్లా, బెర్హామోర్, ఒడిషా (ఎక.2.130 డెస్)లో సర్వే నం.లు 119, 130, 155, 169, 181, 352లోని ఫ్రీ హోల్డ్ ల్యాండ్ ఫ్యాక్టరీ భవనముతోసహా, వివిధ కట్టా నం. ల్లోకి వచ్చు ప్లాట్ నం.లు 149, 161, 293, 295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840, ల్యాండ్ & ఫ్యాక్టరీ భవనము.	176.14	8.81
బ్లాక్ 8	దిగువ ఇచ్చటగల ప్లాంట్ & మిషనరీ : ఎ. కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.553లో 1.44 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారి లీజింగ్. బి. కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.552 & 573 (18.269946ఎన్ & 79.32707ఇ)లో 1.80 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజింగ్. సి. తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామం యొక్క ఎస్‌వై.నం.499పి మరియు 551 లో కలర్ గ్రానైట్ కొరకు లీజుకు తీసుకున్న క్వారీ పరిధి 3.33 హెక్టార్లు.	51.10	2.55
బ్లాక్ 9	దిగువ ఉన్న ప్లాంట్ & మిషనరీల వద్ద : ఎ. బబన్‌పూర్ (నం.186)& పితంబర్‌పూర్ (నం.230), సంతోష్‌పూర్ పోస్టు, పత్రాపూర్ తహసిల్, గంజం జిల్లా, ఒడిషా రాష్ట్రం (పిన్: 760104) గ్రామాలలో మైనింగ్ ఆఫీసర్, బర్హాంపూర్, ఒడిషా రాష్ట్రం నుండి లీజ్డ్, 4.929 హెక్టార్ల విస్తీర్ణంతో కలర్ గ్రానైట్ ఖారీస్ & స్ట్రీడ్ కొరకు ఖ్వారీ లీజ్. బి. బాబన్‌పూర్ గ్రామం, పతాపూర్ తహసిల్, గంజం జిల్లా, ఒడిషా, కట్టా నం.159/7 & వివిధ కట్టా నం.లు (ఎక.6.886డెస్) ఒడిషా రాష్ట్రం. సి. మజ్‌హిగాం గ్రామం& మౌజా, తహసిల్‌ఒనిషి, గంజం జిల్లా, బెర్హామోర్, ఒడిషా (ఎక.2.130డెస్), సర్వే నం. 119, 130, 155, 169, 181, 352లోకి వచ్చు ప్లాట్ నం.లు 149, 161, 293, 295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840, ల్యాండ్ & ఫ్యాక్టరీ భవనము, వివిధ కట్టా నం.లు సర్వే నం.లు 119, 130, 155, 169, 181, 352లలోకి వచ్చు ప్లాట్ నం.లు 149, 161, 293, 295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840, ల్యాండ్ & ఫ్యాక్టరీ భవనము.	117.18	5.86
బ్లాక్ 10	దిగువ ఉన్న వద్ద ప్లాంట్& మిషనరీ : ఎస్ఎఫ్ నం.27, మీలిసాతివాడ గ్రామం, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర.-532 201.	34.26	1.71
బ్లాక్ 11	దిగువ ఉన్న వద్ద ప్లాంట్ & మిషనరీ : హనకాడపుర గ్రామం, కనకపుర తాలూక, రామనగర జిల్లా, కర్నాటక-562 117.	37.80	1.89
బ్లాక్ 12	దిగువ ఉన్న వద్ద స్టాక్ / ఇన్వెంటరీ (ఖ్వారీలో గ్రానైట్ స్లాబ్స్ / బ్లాక్స్ / స్టోన్స్ యొక్క మెజార్టి కలిగియుంది) : ఎ. కొత్తగట్టు గ్రామం, శంకర పట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.553 లో 1.44 హెక్టార్ల విస్తీర్ణంపై కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజ్. బి. కొత్తగట్టు గ్రామం, శంకర పట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.552 & 573 (18.269946ఎన్ & 79.32707ఇ)లో 1.80 హెక్టార్ల విస్తీర్ణంపై కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజ్. సి. కొత్తగట్టు గ్రామం, శంకర పట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం యొక్క సర్వే నం.499పి& 551 లో 3.33 హెక్టార్ల విస్తీర్ణంపై కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజ్.	414.25	20.71
బ్లాక్ 13	దిగువ ఉన్న వద్ద స్టాక్ / ఇన్వెంటరీ (ఖ్వారీలో గ్రానైట్ స్లాబ్స్ / బ్లాక్స్ / స్టోన్స్ యొక్క మెజార్టి కలిగియుంది): ఎ. బాబన్‌పూర్ (నం.186) & పితంబర్‌పూర్ (నం.230, సంతోష్‌పూర్ పోస్టు, పత్రాపూర్ తహసిల్, గంజం జిల్లా, ఒడిషా రాష్ట్రం (పిన్: 760104) గ్రామాలలో 4.929 హెక్టార్ల విస్తీర్ణంపై వ్యాప్తితో కలర్ గ్రానైట్ కొరకు ఖ్వారీ లీజ్. బి. బబన్‌పూర్ గ్రామం, పతాపూర్ తహసిల్, జిల్లా గంజం, ఒడిషా, కట్టా నం.159/7 మరియు వివిధ కట్టా నం.లు (ఎక.6.886డెస్) ఒడిషా రాష్ట్రం.	69.09	3.45
బ్లాక్ 14	హనకదాపూర గ్రామం, కనకపూర తాలూక, రామానగర జిల్లా, కర్నాటక-562117 వద్ద స్టాక్ / ఇన్వెంటరీ (గ్రానైట్‌స్లాబ్స్/ బ్లాక్స్/ స్టోన్స్ యొక్క మేజర్లీ కలిగియుంది)	27.97	1.40
బ్లాక్ 15	ఇచ్చట దిగు ఆఫీసు ఇక్విప్మెంట్ : నం.45, మొదటి మెయిన్ రోడ్, గాంధీనగర్, అడ్యార్, చెన్నై-600020.	1.88	0.09
బ్లాక్ 16	కార్ (వెహికల్-స్కార్పియో : కెఎ-05-ఎంవి-7287 – చాసిస్ నంబరు – ఎంఎ1టిఎ2డబ్ల్యుజియక్స్‌హెచ్2ఎఫ్16647 – రిజిస్ట్రేషన్ తేది- 14 జులై 2017	4.90	0.25

బిడ్డరుదారులు వివరణాత్మక నియమాలు & షరతులను మరియు టెండరు పత్రాలు (ఇ-వేలం ప్రక్రియ మెమోరండం)ను వెబ్‌సైట్: https://nbid.nesl.co.in/app/login ద్వారా పరిశీలించవచ్చును మరియు వేలం అమ్మకం ప్రకటన కొరకు www.ibbi.gov.in ను కూడా దర్శించవచ్చును. వారు ఇమెయిల్ : araventhanse@nesl.co.in, ipsupport@nesl.co.in, sankar@nesl.co.in, ద్వారా సంప్రదించచ్చును లేదా క్రింది సంకతందారున్ని freeworldliquidation@gmail.com వద్ద వ్రాయవచ్చును, సంప్రదించు నంబర్లు : శ్రీ అరవెంతం ఎస్ఇ +91-9384676709, లేదా సంప్రదించండి: శ్రీ సుదంషు పాండే, మొబైల్ నం. +91-98219 16190. వడ్డీ, చార్జీలు లేదా వర్తించునట్లుగా పన్నులుతోపాటు బిడ్ ధరను చెల్లింపులు గెలుపొందిన బిడ్డరుదారుచేత ఇ-వేలం అమ్మకం ప్రక్రియ మెమోరండంలో ఇచ్చిన కాలవ్యవధిలోగా పూర్తిచేయవలెను మరియు అలా చేయుటలో విఫలం చెందిన అతనికి పెనల్ వేలం కొరకు ఆస్కారం ఉండదు, మరియు డిపాజిట్‌చేసిన మొత్తాలు పరిమితి లేకుండా జప్తుచేయబడుతుంది. మరియు అమ్మకం అమ్మకంను రద్దుచేసుకోవచ్చును. ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులర్ 31ఎ(1)(హెచ్) అనగా., స్టాక్‌హోల్డర్స్ కన్సల్టేషన్ కమిటీ తో సంప్రదింపుల్లో, లిక్విడేటర్ అనుకూలమైన కాలవ్యవధి కొరకు చెల్లింపుల కాలవ్యవధిని తొంబై రోజులకు పొడిగించుటకు ఆమోదించవచ్చును. లిక్విడేటర్ ఏదేని స్థాయిలో వేలం ప్రొసిడింగ్ నుండి ఏదేని ఆస్తిని తీసివేయు లేదా భాగంను తీసివేయు లేదా ఇ-వేలంను నిలిపివేయు/రద్దుచేయు లేదా ఏదేని లేదా అన్ని ఆఫర్లను / బిడ్స్‌ను ఆమోదించు లేదా తిరస్కరించు సరైన హక్కును కలిగియుంటారు. అమ్మకపు ప్రకటనలో ఏవేని ఆధునీకరణలను వెబ్‌సైట్ https://nbid.nesl.co.in/app/login పై అప్‌లోడ్ చేయబడుతాయి, బిడ్డరుదారులందరూ దయచేసి నిరంతరాయంగా వెబ్‌సైట్‌ను దర్శించవలసిందిగా కోరబడుచున్నది.

ప్రదేశం : చెన్నై
తేది : 12.09.2024
సం/- ఎంజి చంద్రశేఖరన్
ఫ్రీ వర్ల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క లిక్విడేటర్ (ఇన్ లిక్విడేషన్)
ఐబిబిఐ రిజిస్టరింగ్ నం. : ఐబిబిఐ/ఐపిఎ-003/00337/2021-2022/13620
ఎఎఫ్ఎ వాలిడిటీ తేది : 30.06.2025
చిరునామా : ఫ్లాట్ నం.104, తియానా, హీరానందని ఇల్లు, 5/63, పాత మహాబలిపురం రోడ్ (ఓఎంఆర్), ఇగట్టూర్ గ్రామం, నావలూర్ పోస్టు ఆఫీసు, మరిన మాల్ దగ్గర, చెంగల్‌పట్ జిల్లా, తమిళనాడు-600130.

ప్రతి పేదవిద్యార్థికీ కార్పొరేట్ స్థాయి విద్య

ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్ -హైదరాబాద్ బ్యూరో

విద్యపై ఖర్చుపెట్టే ప్రతిపైసా దేశ భవిష్యత్తుకు పెట్టుబడి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని

చెప్పారు. ప్రతి పేద విద్యార్థికీ కార్పొరేట్ స్థాయిలో అత్యున్నతస్థాయిలో విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని మరోమారు స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ భవన నమూనాలను ఆయన పరిశీలించారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనుగుణంగా స్థల సేకరణ అంశంపై అధికారుల వద్ద ఆరా తీశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షిల్ స్కూల్స్ ద్వారా రాష్ట్రంలోని దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలతో పాటు ప్రతి పేద విద్యార్థికి అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. కేవలం విద్యతోనే జీవన ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. సమీక్షా సమావేశంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎస్‌సి గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

262 అక్రమ నిర్మాణాల కూల్చివేత

- ఆక్రమణలు, వాణిజ్య సముదాయాలు, ఫాంహౌజ్‌లు, లేఅవుట్లు నేలమట్టం
- 262 అక్రమ నిర్మాణాల కూల్చివేత
- 111.72 ఎకరాల భూమి స్వాధీనంపై ప్రభుత్వానికి నివేదిక

హైదరాబాద్ -హైదరాబాద్ బ్యూరో

హైడ్రా హైస్పీడ్‌తో దూసుకెళ్తోంది. ప్రభుత్వ స్థలాలు, జంట జలాశయాలు, నాలాల పరిరక్షణ లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చేపట్టిన ఆపరేషన్‌తో ప్రముఖుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. తమ నిర్మాణాల జోలికి రాకుండా ఎన్ని పైరవీలు చేస్తున్నా హైడ్రా కమిషనర్ ఐజీ రంగనాథ్ డోంట్ కేర్ అంటున్నారు. ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా అమలు చేసేందుకు వెనుకాడటం లేదు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలను, లేఔట్లను కూల్చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొత్తం 23 ప్రాంతాల్లో 262 అక్రమ నిర్మాణాలను కూల్చేసిన హైడ్రా 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు బుధవారం హైడ్రా ప్రభుత్వానికి నివేదించింది. రెండున్నర నెలల రిపోర్టును అందజేసింది.

కమిషనర్ ఐజీ రంగనాథ్ నేతృత్వంలో ముందుకెళ్తున్న హైడ్రా దూకుడుకు బ్రేకులు వేయాలని పలువురు రాజకీయ నాయకులు, కార్పొరేట్లు, బిల్డర్లు, రియల్టర్లు ఎన్ని ఒత్తిళ్ళ, జిమ్మిక్కులు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రాను మరింత బలోపేతం చేస్తోంది. అయితే, ఆక్రమణల కూల్చివేత సందర్భాల్లో కొందరు ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ తరుణంలో హైడ్రాకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ సిబ్బంది కేటాయింపుతోపాటు మరిన్ని అధికారులను కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిసింది. రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, నీటి పారుదల, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు తదితర ముఖ్య శాఖలతోపాటు హైడ్రాను చేర్చనున్నారు. ఇప్పటి వరకు భూ ఆక్రమణలకు సంబంధించిన నోటీసులు కలెక్టర్, ఆర్‌డిఒ, ఇరిగేషన్, ఫైర్, తహసీల్దారు ఆధ్వర్యంలో ఇస్తున్నారు. మున్సిపల్ పరిధిలోనైతే ఇది ఆయా సంస్థలకు ఉంటుంది. కానీ ఆక్రమణ నిర్మాణాలపై నోటీసులు ఇచ్చేందుకు హైడ్రాకు అధికారం లేదు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ముందస్తు నోటీసులు ఇచ్చిన తర్వాత ఆక్రమణలను హైడ్రా నేలమట్టం చేస్తోంది.

పెద్దఎత్తున ఫిర్యాదులు

నగరవ్యాప్తంగా నాలాలు, చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై హైడ్రా రంగంలోకి దిగినప్పటి నుంచి ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నేతల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రజాప్రతినిధుల అక్రమ నిర్మాణాలకు సంబంధించి డ్రోన్ చిత్రాలను 'ఎక్స్'లో పోస్ట్ చేసి వాటిని సైతం కూల్చాలని ఫిర్యాదు చేస్తున్నారు. ప్రయివేటు భూముల్లో పార్కు ఏరియా స్థలాన్ని యజమానులు అమ్ముకోకుండా రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

15 మంది ఇన్‌స్పెక్టర్లు, 8 మంది ఎస్‌ఐల కేటాయింపు

ప్రభుత్వ ఆదేశాలతో హైడ్రాకు 15 మంది ఇన్‌స్పెక్టర్లు, ఎనిమిది మంది ఎస్‌ఐలను పోలీస్ శాఖ కేటాయించింది. అవసరాన్ని బట్టి కానిస్టేబుళ్లనూ డిప్యూటేషన్‌పై పంపించనున్నారు. ఈ నెలాఖరుకల్లా పోలీస్ స్టేషన్ ఏర్పాటే కాకుండా, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్‌తోపాటు తదితర విభాగాల అధికారులూ హైడ్రాకు కేటాయించే అవకాశముంది. హైడ్రా విధులను అడ్డుకున్న వారితోపాటు ఆక్రమణదారులపై ఇప్పటికేవివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదవుతున్నాయి.

262 అక్రమ నిర్మాణాల కూల్చివేత

అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను, చెరువులను పరిరక్షించేందుకు రంగంలోకి దిగిన హైడ్రా ఆక్రమణదారుల నుంచి ఇప్పటి వరకు వంద ఎకరాలకుపైగా స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొత్తం 23 ప్రాంతాల్లో 262 నిర్మాణాలను కూల్చేసిన హైడ్రా 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. జూన్ 27న ఆక్రమణ నిర్మాణాలను నేలమట్టం చేయడం మొదలు పెట్టిన హైడ్రా రెండున్నర నెలలుగా చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది.

మొదటగా కూల్చివేతలు ఫిలింనగర్‌లో లోటస్ పాండ్ పార్క్, 1, హయత్‌నగర్‌లో రోడ్డు ఆక్రమణ ఫెన్సింగ్ 1, ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో పార్కుల ఆక్రమణ, గోడల నిర్మాణం 3, బంజారాహిల్స్‌లోని మోతీనగర్‌లో 2, ఫిలింనగర్‌లో బీజేఆర్‌నగర్‌లోని నాలా ఆక్రమణపై 1, జాగుల రామారంలో లేక్ ఆక్రమణపై 5 నిర్మాణాలను నేలమట్టం చేసింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10లో ఫుట్‌పాత్ ఆక్రమణపై 1, అమీర్‌పేట్‌లో నాలాలా ఆక్రమణలపై 3 స్లాబ్‌లను కూల్చేశారు. రామ్‌నగర్ మణెమ్మ గల్లీలో 3, గగన్‌పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్‌పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను తొలగించినట్టు హైడ్రా వెల్లడించింది. అత్యధికంగా అమీన్‌పూర్‌లో 51 ఎకరాలు, మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు.

చోరీకి వచ్చి విద్యుద్ఘాతంతో ఇద్దరు మృతి

- సోలార్ ప్లాంట్ ఫెన్సింగ్ కట్ చేస్తుండగా ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సోలార్ ప్లాంట్‌లో రాగి తీగ దొంగతనానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని బోయినపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్‌ఐ శివనాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. బోయిన్‌పల్లి ప్రగతి సోలార్ ప్లాంట్‌లో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని యజమాని చుట్టూ రెండు అంచెల ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ప్లాంట్ లోపల భాగంలో ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నారు. మంగళవారం రాత్రి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మొదటి ఫెన్సింగ్‌ను కట్ చేశారు. ఆ తర్వాత లోపలి భాగంలో ఉన్న ఎలక్ట్రిక్ ఫెన్సింగ్‌ని పట్టుకోగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతులు జోగులంబ జిల్లా ఇటిక్యాల మండలానికి చెందిన బాలస్వామి (42), అతని కుమారుడు జయరాజు (17)గా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలంలో వైర్ కట్టర్లు, ఒక టవర్ లోపల రాళ్లు, గోనె సంచులు లభ్యమయ్యాయి. మృతులిద్దరూ రాగి తీగ దొంగతనానికి వచ్చి.. విద్యుద్ఘాతానికి గురైనట్టు ప్రాథమిక విచారణలో నిర్ధారించారు. కేసు దర్యాప్తులో ఉంది.

కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని కాన్గల్ గ్రామంలో జరిగింది. బుధవారం ఎస్‌ఐ రవికాంతరావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొమ్మాట స్వామి (32) అదే గ్రామానికి చెందిన పెద్దమ్యాతరి మల్లయ్య వద్ద ఐదేండ్ల కిందట మూడు ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతివృష్టి, అనావృష్టితో పంటలు సరిగ్గా పండక అప్పులు పెరిగిపోయాయి. వాటికి తోడు ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్నాడు. దాంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తి చెంది తాను కౌలుకు చేస్తున్న వ్యవసాయ పొలం వద్దనున్న వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య దొమ్మాట లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇంటి యజమాని మృతితో కుటుంబం రోడ్డున పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

వరద బాధిత పాలసీదారులకు మద్దతు

- ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ వెల్లడి

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వినాశకరంగా వరదలు వచ్చినపడిన నేపథ్యంలో బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలువనున్నట్లు ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ వెల్లడించింది. వరదల వల్ల ప్రభావితమైన పాలసీదారులకి తక్షణ మద్దతు, సహాయం అందించేందుకుగాను ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామని.. తమ బృందం ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని పేర్కొంది.

కార్బన్‌ను తగ్గించడమే లక్ష్యం

- ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్‌లో నిపుణులు

హైదరాబాద్ : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఆధ్వర్యంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్ 23వ ఎడిషన్ ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసిసిలో సెప్టెంబర్ 11, 12 తేదీలలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ సంవత్సరం "శక్తి సామర్థ్యం ద్వారా తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు మార్పును వేగవంతం చేయడం" అనే థీమ్‌ను ఎంచుకుంది. బుధవారం జరిగిన సమావేశంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఇఇ) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జాతీయ ఇంధన సామర్థ్య విధానాలు, కార్యక్రమాలపై తన అభిప్రాయాలను తెలిపారు. సుస్థిర ఇంధన విధానాలను నడపడంలో పరిశ్రమలు కీలక పాత్ర పోశిస్తాయన్నారు. కర్బన ఉద్గార లక్ష్యాలను సాధించడంలో శక్తి సామర్థ్యాలు కీలక పాత్ర పోశిస్తాయన్నారు. ఈ సమ్మిట్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు, ప్రధాన సంస్థల నుండి 2000 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

గాంధీ ఆస్పత్రిలో జూనియర్ వైద్యురాలిపై దాడి

- పోలీసుల అదుపులో నిందితుడు
- రక్షణ కల్పించాలని సూపరింటెండెంట్‌కు జూడాల విజ్ఞప్తి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్‌పై దాడి జరిగింది. ఇతర సిబ్బంది అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకెళ్తే.. ప్రకాష్ అనే వ్యక్తి ఓ రోగి సహాయకుడిగా బుధవారం గాంధీ ఆస్పత్రికి వచ్చాడు. అక్కడ ఎమర్జెన్సీ వార్డులో విధులు నిర్వహిస్తున్న ఓ జూనియర్ వైద్యురాలిపై దాడికి యత్నించాడు. ఆప్రాన్ లాగి, దాడి చేసేందుకు యత్నించడంతో అక్కడే ఉన్న ఇతర సిబ్బంది అడ్డుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో అతన్ని అదుపులోకి తీసుకుని చిలకలగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాడి చేస్తున్న దృశ్యాలు సిసిటివి కెమెరాలో రికార్డయ్యాయి. కాగా, సదరు వ్యక్తికి మూర్ఛ వ్యాధి ఉన్నట్టు, దాడి చేసిన సమయంలో మద్యం కూడా సేవించి ఉన్నట్టు పోలీసులు నిర్ధారించారు.

కఠిన చర్యలు తీసుకోవాలి: జూడాలు

మహిళా డాక్టర్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని గాంధీ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. దాడి అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజకుమారిని జూడాలు కలిశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ చెప్పారు. బందోబస్తు కూడా పెంచనున్నట్టు హామీ ఇచ్చారు.

సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

నయా ఉదారవాద విధానాల్ని తిప్పికొట్టాలి

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కార్మికుల పట్ల నయా ఉదారవాద విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మికులకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నయా ఉదారవాద విధానాల్ని అమలు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను ఒత్తిడికి గురి చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే, రవాణా వ్యవస్థలను ప్రయివేటు పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు రిక్రూట్ చేయకుండా అవుట్‌సోర్సింగ్ పద్ధతులను పాటించి నిరుద్యోగాన్ని పెంచుతుందని వాపోయారు. దేశంలో నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలమైందని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనాలు రూ.26,000 కార్మికులకు ఇవ్వాలని, లేకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, జిల్లా ఆఫీస్ బేరర్స్ నన్నేసాహెబ్, జంగం గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

కోదండరాంకు వినతిని అందిస్తున్న నాయకులు

దళిత క్రైస్తవులకు న్యాయం చేయండి

- కోదండరాంకు అణగారిన క్రైస్తవ జన సమాఖ్య వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దళితుల నుంచి క్రైస్తవులుగా మారిన వారికి న్యాయం చేయాలని అణగారిన క్రైస్తవ జన సమాఖ్య (ఉద్యమ పార్టీ) కోరింది. ఈ మేరకు బుధవారం సమాఖ్య జాతీయ కన్వీనర్ నాగళ్ల పోచయ్య ఇశ్రాయేల్, జాతీయ కో కన్వీనర్లు ఎం.వీ.జాన్సన్, ఆంధ్ర్యూ జేవియర్ హైదరాబాద్ లోని టిజెఎస్ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు వినతిపత్రం సమర్పించారు. దళిత క్రైస్తవులను తిరిగి ఎస్‌సి జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అప్పటి వరకు బిసి-సిలో ఉన్న దళిత క్రైస్తవులకు ప్రత్యేక కమిషన్, మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి న్యాయం చేయాలని సూచించారు. దళితుల నుంచి బుద్ధిస్టులుగా, సిక్కులుగా మారిన వారిని తిరిగి ఎస్‌సి జాబితాలో చేర్చారని వారు గుర్తుచేశారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ వారి సమస్యలను, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

లక్ష్మాపూర్‌లో దాహం దాహం

- ట్యాంకర్లతో నీటి సరఫరా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న మల్లన్న సాగర్ కాలనీకి చెందిన లక్ష్మాపూర్ గ్రామంలో నీటి కటకట నెలకొన్నది. గ్రామంలో నీటి సరఫరాకు సంబంధించిన పైప్‌లైన్ పగిలిపోయి మూడు రోజులైనా మరమ్మతులు చేయలేదు. దాంతో లక్ష్మాపూర్ గ్రామస్తులు తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. మూడు రోజులుగా తాగునీరు రావడంలేదని గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకుపోయారు. గ్రామ కార్యదర్శి వాటర్ పైప్‌లైన్ మరమ్మతులు చేసే సిబ్బంది దృష్టికి తీసుకుపోయినా ఇప్పటివరకు మరమ్మతులు చేయలేకపోయారు.

దాంతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. వర్షాకాలం నేపథ్యంలో చాలా చోట్ల నీటి సరఫరా పైప్‌లైన్లు దెబ్బతింటున్నాయి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే పనులు చేపడితే గ్రామాల్లో నీటి సమస్య ఉండదని గ్రామస్తులు తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తే సరిపోవడం లేదని, వెంటనే పైప్‌లైన్ మరమ్మతులు చేసి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

తోషిబాలో సిఐటియు విజయం

- బిఎంఎస్, ఐఎన్‌టియుసి కూటమిపై 404 ఓట్ల మెజార్టీతో గెలుపు

హైదరాబాద్ -హైదరాబాద్ బ్యూరో



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారం శివారులో ఉన్న తోషిబా పరిశ్రమలో బుధవారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు నాలుగోసారి విజయ దుందుభి మోగించింది. సిఐటియు తరపున ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పరిశ్రమ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు మల్లికార్జున్ బరిలో నిలవగా.. బిఎంఎస్, ఐఎన్‌టియుసి కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలో దిగాయి. పరిశ్రమలో మొత్తం 1143 ఓట్లకు గాను అన్ని ఓట్లు పోలయ్యాయి. అందులో 21 ఓట్లు చెల్లలేదు. కాగా మిగిలిన ఓట్లలో ఐఎన్‌టియుసికి 359 ఓట్లు, సిఐటియుకు 763 ఓట్లు వచ్చాయి. దాంతో ఐఎన్‌టియుసిపై సిఐటియు అధ్యక్షులు మల్లికార్జున్ 404 ఓట్ల మెజార్టీతో భారీ విజయం సాధించారు. ఈ సందర్భంగా పరిశ్రమలో కార్మికులు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పటాన్‌చెరు పట్టణంలో కార్మికులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. అనంతరం మల్లికార్జున్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సిఐటియు ఎర్రజెండాను భారీ మెజార్టీతో గెలిపించిన తోషిబా కార్మికులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్టు చెప్పారు. కార్మికులకు ఇచ్చిన హామీలన్నిటిని రాబోయే రోజుల్లో నెరవేర్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఎన్ని యూనియన్లు కూటములుగా ఏర్పడినా.. ఎన్ని ఎత్తులు పన్నినా కార్మికుల విజయం ముందు బోసిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు రాజయ్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి అనంతరావు, నాయకులు, తిరుపతి, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

నేడు, రేపు టెట్ మార్కుల సవరణ

పాఠశాల విద్యాశాఖ వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ)కి దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) మార్కులను సవరణ చేసుకునేందుకు పాఠశాల విద్యాశాఖ అవకాశం కల్పించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురు, శుక్రవారాల్లో టెట్ మార్కులను సవరణ చేసుకోవాలని సూచించారు. ఈనెల 13 తర్వాత టెట్ మార్కులను కలపడం, సవరించుకునే అవకాశం ఉండబోదని స్పష్టం చేశారు. టెట్ మార్కుల సవరణకు https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. ఇప్పుడు ఇచ్చే టెట్ మార్కులనే డీఎస్సీలో పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. జులై 18 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డిఎస్‌పి రాతపరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేయగా, 2,45,263 (87.61 శాతం) మంది అభ్యర్థులు రాతపరీక్షలకు హాజరయ్యారు. 34,694 (12.39 శాతం) మంది గైర్హాజరయ్యారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డిఎస్‌సి నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

సాగర్ డ్యామ్ గేట్ల మూసివేత

ఎగువ నుంచి తగ్గిన వరద ప్రవాహం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎగువన కృష్ణానది పరివాహక ప్రాంతాల నుంచి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో బుధవారం నాగార్జునసాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లను ఎన్ఎస్‌పి అధికారులు మూసేశారు. బుధవారం ఉదయ 6గంటలకు 4 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల 9గంటలకు ఒక్కసారిగా వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో క్రమేపీ గేట్లను ఎన్ఎస్‌పి అధికారులు తగ్గించుకుంటూ పూర్తిగా మూసేశారు. శ్రీశైలం జలాశయం జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 43,209 క్యూసెక్కుల వరద నీరు సాగర్ జలాశయానికి విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా.. ప్రస్తుతం 589.20 అడుగుల వద్ద నీరు నిల్వ వుంది.

డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతానికి 309.6546 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,354 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 9245 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వ ద్వారా 2210 క్యూసెక్కుల నీటిని, ఎస్‌ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి మొత్తం 43,209 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రజావాణికి 527 దరఖాస్తులు

హైదరాబాద్ -హైదరాబాద్ బ్యూరో

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 527 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 80, విద్యుత్ శాఖకు సంబంధించి 79, మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించి 68, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 63, ఇతర శాఖలకు సంబంధించి 237 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఏ సమస్య వచ్చినా సంప్రదించండి : సీతక్క

హైదరాబాద్ -హైదరాబాద్ బ్యూరో

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) అధికారులను ఆదేశించారు. యునెస్కో ప్రమాణాలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి సీతక్క అధ్యక్షతన ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయం రాష్ట్ర స్థాయి మేనేజెంట్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. అందులో యువజన, సాంస్కృతిక, టూరిజం శాఖ కార్యదర్శి వాణిప్రసాద్, టూరిజం కార్పొరేషన్ ఎమ్‌డీ ప్రకాశ్‌రెడ్డి, ములుగు కలెక్టర్ దివాకర్, పురావస్తు, దేవాదాయ శాఖ అధికారులు, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

టిజెఎస్‌లోకి కార్మిక నేత ఆకుల శ్రీనివాస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కార్మికుల హక్కుల కోసం పనిచేయడానికి తెలంగాణ జన సమితి సిద్ధంగా ఉందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం వెల్లడించారు. కార్మిక నాయకులు, తెలంగాణ ఉద్యమ కారుడు ఆకుల శ్రీనివాస్ బుధవారం హైదరాబాద్‌లో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజేఎస్ లో చేరారు. కోదండరాం ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం టీజేఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన సభలో కోదండరాం మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల గోడు వినే ప్రభుత్వం ఉన్నదని తెలిపారు. జిహెచ్ఎంసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్‌తో పాటు జిహెచ్ఎంసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు జహీర్, యాకయ్య తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్, బైరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సెల్లేకార్ గాడ్జెట్స్, పిజి ఎలక్ట్రోప్లాస్ట్‌తో జట్టు

హైదరాబాద్ : గృహోపకరణాల రంగంలోని సెల్లేకార్ గాడ్జెట్స్ లిమిటెడ్ తాజాగా పిజి ఎలక్ట్రోప్లాస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా కొత్తగా ఎయిర్ కండీషనర్లు, కూలర్ల తయారీ భాగస్వామిగా వ్యవహరించనుందని సెల్లేకార్ గాడ్జెట్స్ తెలిపింది. దీంతో తమ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో విశేష విస్తరణకు దారితీయనుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇరు సంస్థలు భారతీయ మార్కెట్ అవసరాలను అందించే నాణ్యతాయుత, శక్తి సామర్థ్యం గల ఉత్పత్తులను అందించడానికి నిబద్ధతను కలిగి ఉన్నాయని తెలిపాయి.

ఫుడ్ పాయిజన్‌ను పట్టించుకోరా?

- రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య
- విద్యార్థులకు పౌష్టికాహారంతోనే ఆరోగ్యం
- ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం కోదండరామ్
- రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయడానికి సిద్ధం
- మాజీ ఎంపి వి హనుమంతరావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిసి సంక్షేమ హాస్టల్స్, గురుకులాల్లో ఇటీవల ఫుడ్ పాయిజన్‌తో 36 మంది విద్యార్థులు చనిపోగా, 800 మంది అస్వస్థతకు గురైనా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజ్యసభ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బిసి యువజన సంఘం రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్టల్స్‌లో విద్యార్థులు పాము కాటుకు బలవుతున్నా పట్టించుకునే నాథుడేలేడని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాలను అభివృద్ధి చేసి సొంత భవనాలు నిర్మించాలని, ఉన్నత వృత్తి విద్యా కోర్సుల్లో బిసి విద్యార్థులను ప్రోత్సహించడానికి ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలను రూ.3 వేలకు పెంచాలన్నారు. వెంటనే బిసి కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, విద్యా, ఉద్యోగ రంగాల్లో జనాభా దమాషా ప్రకారం బిసిల రిజర్వేషన్లను 52 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. బిసిలకు అన్యాయం చేస్తున్న రోస్టర్ పాయింట్లను మార్చాలని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు బిసి గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విదేశీ విద్య స్టైఫండ్ పథకం కింద అర్హులైన వారందరికీ స్టైఫండ్ చెల్లించడానికి బడ్జెట్‌ను రూ.60 కోట్ల నుంచి రూ.300 కోట్లకు పెంచాలని, బిసి స్టడీ సర్కిల్‌కు రూ.200 కోట్లు కేటాయించాలని అన్నారు. బడ్జెట్‌లో బిసి కార్పొరేషన్‌కు సబ్సిడీ రుణాల పంపిణీకి రూ. నాలుగు వేల కోట్లు కేటాయించాలని, బిసి ఫెడరేషన్లను కార్పోరేషన్లుగా మార్చాలని కోరారు.ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ ఎం కోదండరామ్ మాట్లాడుతూ.. హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం పెడితేనే ఆరోగ్యవంతంగా ఉంటారని, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని కోరారు. విద్యార్థులకు ఉపకార వేతనాల పెంపు న్యాయమైన డిమాండ్ అని దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మాజీ ఎంపి వి హనుమంతరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయడానికి సిద్ధంగా ఉందని, ఇప్పటికే రూ.150 కోట్ల నిధులను కేటాయించిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహించి బయట పెట్టకుండా తొక్కి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్, పగిళ్ల సతీష్, తెలంగాణ నిరుద్యోగ జెఎసి చైర్మన్ నీల వెంకటేష్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, బిసి రాష్ట్ర నాయకులు గొరిగె మల్లేష్, గుజ్జ సత్యం, రాజ్ కుమార్ పాల్గొన్నారు.